RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శుక్రవారం 04- 9- 2026 సంపుటి : 6 సంచిక : 209 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00



## ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

- ఏ దేశమూ ఇరాన్‌కు సహాయం చేయకూడదు
- ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తాం
- ఇరాన్‌తో వాణిజ్యంపై భారత్‌కు అమెరికా హెచ్చరిక!
- మోదీ, ఇరాన్ అధ్యక్షుడు భేటీ నేపథ్యంలో వ్యాఖ్యలు



## కేంద్ర యోగా ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటుపై కేంద్రం నుంచి ఉత్తర్వులు

- రూ.100 కోట్లతో 100 పడకలతో సంస్థ ఏర్పాటు
- రూ.9.94 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రాథమిక
- పనులు త్వరలో ప్రారంభం
- మంత్రి శ్రీ సత్యకుమార్ వెల్లడి

2లో

# నన్ను తొలగించడం కుట్రే..

- రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- నన్ను తొలగించకపోతే తప్పుకుంటానన్నారు
- బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు
- కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటా.. నేను పార్టీ మారను
- నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని
- రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు
- బీసీ మహిళా మంత్రిగా అణచివేతకు గురయ్యా
- నిర్ణయంపై రేవంత్ ఆత్మపరిశీలన చేసుకోవాలి
- బర్తరఫ్ పై మీడియా సమావేశంలో కొండా సురేఖ
- అధిష్టానానికి పంపిన లేఖ కొండా సురేఖ రిలీజ్

మిగతా 2లో





హైదరాబాద్, **అభ్యుదయం**

మంత్రి పదవి నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సురేఖను తొలగించకపోతే తాను తప్పుకొంటానని అధిష్ఠానాన్ని రేవంత్ బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు. లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకముందే.. తన బర్తరఫ్‌ను ఆమె ధ్రువీకరించారు. ఈ సందర్భంగా టీవీ9తో మాట్లాడిన సురేఖ పలు కీలక విషయాలను వెల్లడించారు. తనను తొలగించే ముందు కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. తన వివరణ కూడా తీసుకోలేదని, రాజీనామా చేయాలని కూడా ఎవరూ చెప్పలేదన్నారు. అధిష్ఠానం నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదని చెప్పారు. తనతో మాట్లాడి వివరణ తీసుకుని ఉండాల్సిందని అన్నారు.




కొండా సురేఖ

## బర్తరఫ్

మంత్రివర్గం నుంచి ఉద్వాసన
రాజీనామాకు నిరాకరించిన సురేఖ
బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్
గవర్నర్ కు సిఎం రేవంత్ రెడ్డి లేఖ
సిఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..
చిన్నారెడ్డి పైనా కాంగ్రెస్ పార్టీ వేటు

2లో

# కాంగ్రెస్ సర్కార్‌ను నిషేధ జాబితాలో పెట్టాలి..

- రైతుబీమా బంద్, రైతుబంధు ఎగ్గొట్టి రూ.29వేల కోట్లు లూటీ చేసిన సర్కార్
- రుణమాఫీపై దమ్ముంటే చర్చకు రా సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్
- కొడిపల్లి సమరభేరి సభలో ధ్వజం



మెదక్, **అభ్యుదయం**: రైతులు, సామాన్యుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ సర్కార్‌ను, రేవంత్‌రెడ్డిని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిషేధ జాబితాలో పెట్టి ఓడించడం ఖాయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను

- మిగతా 2లో పేజీలో

## కేబినేట్ లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..



- సురేఖ, చిన్నారెడ్డి స్థానంలో కొత్త వారికి చాన్స్
- ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా గద్వాల విజయ లక్ష్మి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద
- కుడా ఛైర్ పర్సన్ గా గుండు సుధారాణికి చాన్స్
- బీసీ వర్గానికి చెందిన మహిళలకు అవకాశం

మిగతా 2లో

## పాత ప్రాజెక్టులపై క్రెడిట్ కొట్టే యత్నం

చూపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. పురుషోత్తపట్నం పంపులు కానీ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ కానీ ప్రస్తుత ప్రభుత్వం నిర్మించినవి కావని ఆయన స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 79 శాతం పనులు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

క్షేత్రస్థాయిలో కొత్తగా ఎటువంటి పనులు చేపట్టకుండా, గతంలో పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా లబ్ధి పొందాలని ప్రభుత్వం ఆరాటపడుతోందని జగన్ ఆక్షేపించారు. ప్రజాధనంతో ప్రాజెక్టుల వద్ద ప్రచార కార్యక్రమాలు, పబ్లిసిటీ స్టంట్లు నిర్వహించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.

## కేంద్ర యోగా ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటుపై కేంద్రం నుంచి ఉత్తర్వులు

అమరావతి, సెప్టెంబర్ 3 మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, దీర్ఘకాలిక నొప్పులు, శ్వాసకోశ, మానసిక ఒత్తిడి, నిద్ర, ఇతర సమస్యలకు యోగా, నేచురోపతి విధానాల్లో చికిత్స గుంటూరు నగర సమీపంలోని ప్రత్తిపాడు మండలం నడింపాలెంలో కేంద్ర యోగా?ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటు పనులు వేగం పుంజుకున్నాయి. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యోగా అండ్ నేచురోపతి ద్వారా 100 పడకల ఆసుపత్రితో ఈ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. సంస్థ ఏర్పాటుపై కేంద్రం నుంచి అధికారిక సమాచారం వచ్చినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు ఇందుకు తగ్గట్లు సంస్థ ఏర్పాటుకు అవసరమైన భూమి, రహదారి, డ్రెయినేజీ, స్థల సమతలీకరణ తదితర ప్రాథమిక పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.9.94 కోట్లను మంజూరు చేసినందున తదుపరి పనుల్లో మరింత వేగం పెరుగుతుందని చెప్పారు.

### రూ.9.94 కోట్లతో ప్రాథమిక పనులు

మంజూరైన రూ.9.94 కోట్లలో రూ.6.74 కోట్లు భూసంబంధిత అవసరాలకు, రూ.3.20 కోట్లు స్థల నింపుదల, సమతలీకరణకు కేటాయించారు. ప్రాంగణంలోని కొన్ని ప్రాంతాలు ఎన్‌హెచ్?16 స్థాయి కంటే 2?3 మీటర్ల మేర దిగువన ఉండటంతో అవసరమైన మేరకు నాణ్యమైన మట్టితో నింపి నిర్దేశిత స్థాయికి తీసుకురానున్నారు. వర్షపు నీటి సహజ ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోనున్నారు. సంస్థకు నేరుగా చేరుకునేలా జాతీయ రహదారి 16 నుంచి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమి మీదుగా 40 అడుగుల వెడల్పుతో అప్రోచ్ రోడ్డు నిర్మించనున్నారు. కేంద్రం నుంచి రూ.100 కోట్ల గ్రాంట్‌అఖీఎజఔ ఏర్పాటుకు కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ రూ.100 కోట్ల గ్రాంట్ అందించనుంది. సంస్థకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సి ఉండటంతో, ప్రస్తుతం సంస్థ ఏర్పాటు కోసం అవసరమైన ప్రాథమిక పనులను చేపడుతోంది.

## కేసులో దస్తగిరి వాంగ్మూలం రికార్డు

అమరావతి,సెప్టెంబర్3 మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీవ్రతరం చేసింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి మధ్య జరిగిన భారీ ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని విచారిస్తున్నారు. వివేకా హత్య వెనుక ఆర్థిక మూలాలను, మనీ లాండరింగ్ కోణాన్ని వెలికితీసేందుకు ఈడీ ఈ దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య వెనుక ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలతో పాటు మరికొందరి మధ్య రూ. 40 కోట్ల డీల్ జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఈడీ అధికారులు దస్తగిరిని ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత అనుమానాస్పదంగా జరిగిన బ్యాంకు లావాదేవీల చిట్టాను బయటకు తీస్తున్నారు. అధికారుల ఆదేశాల మేరకు దస్తగిరి తన బ్యాంకు ఖాతాల స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరయ్యారు. గతంలో సీబీఐ విచారణ సందర్భంగా... వివేకాను హత్య చేసేందుకు తనకు రూ. 5 కోట్లు ఇస్తామని ఒప్పందం చేసుకున్నట్లు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చారు.

## కొండా సురేఖ బర్తరఫ్

హైదరాబాద్,సెప్టెంబర్3

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించిన పరిణామమే చోటుచేసుకుంది. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో, ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రతిపాదించిన అధికారిక సిఫార్సు లేఖను సీఎంఓ ఇప్పటికే గౌరవ గవర్నర్‌కు పంపించింది. కొంత కాలంగా కొండా సురేఖ వ్యవహారశైలి ప్రభుత్వానికి, పార్టీకి ఇబ్బందికరంగా మారింది. సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి సీఎం కుటుంబసభ్యులను టార్గెట్ చేయడం, కొండా సురేఖ కుమార్తె సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ పదవుల నుంచి తప్పించాలని సిఫారసు చేయడంతో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో పరిపాలనాపరమైన, నామినేటెడ్ పదవుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, కేకే కుమార్తె గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంబంధిత రంగాలు, అభివృద్ధి సంస్థలకు కూడా నూతన సారథులను ప్రకటిస్తూ ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు.

## కేబినేట్ లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..

హైదరాబాద్,సెప్టెంబర్3: రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద నియమితులయ్యారు. తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణకు సంబంధించిన వివాదం నడుస్తున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘా రెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా చిన్నారెడ్డి కూడా విమర్శల పాలయ్యారు. కొండా సురేఖ తన పైన చర్యల సమయంలో బీసీ కార్డు తెర మీదకు తెచ్చారు. దీంతో.. చిన్నారెడ్డి పైనా చర్యలు వెంటనే తీసుకున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వీరి స్థానం లో కొత్త నియామకాలు చేపట్టారు. చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల విజయ లక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సురేఖ ను బర్తరఫ్ చేయటం తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) ఛైర్ పర్సన్ గా నియమించారు. ఇక.. సురేఖ స్థానంలో కేబినెట్ లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ స్థానంలో కొత్త మంత్రి గా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తి గా మారింది. ఇక.. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో వీరిద్దరి పైనా చర్యలు తీసుకోవాలని రేవంత్ పట్టు బట్టినట్లు తెలుస్తోంది. ఫలితంగా హైకమాండ్ ఆమోదంతో వేటు వేసారు.

## కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సీఈఓ వివేక్ యాదవ్ జూమ్ కాన్ఫరెన్స్

ఏలూరు, సెప్టెంబర్, 3 ఏలూరు జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 లో ముసాయిదా జాబితాలో క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ కు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 ముసాయిదా జాబితాలో అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం, తుది జాబితా తయారీపై గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఎన్నికల విభాగ కార్యాలయం నుండి సీఈఓ వివేక్ యాదవ్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ వివేక్ యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 లో ముసాయిదా జాబితాలో క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై అందిన దరఖాస్తులకు సంబంధించి అర్జీదారులకు నోటీసులు అందించాలని, నోటీసులు అందుకున్న అర్జీదారుల వద్ద విచారణ చేసి, వారి నుండి వివరాలు తీసుకోవాలన్నారు. వాటిని నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకొని, తుది జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 ముసాయిదా జాబితాలో అందిన క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన అర్జీలకు సంబంధించి 74086 అర్జీదారులకు నోటీసులు అందించామని, వాటిలో 65, 959 నోటీసులపై క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిసి విచారణ చేసి, వారి నుండి వివరాలు తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు.

## ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3 ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. “భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు” అని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు.

అవసరమైన ప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. ‘

‘అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు.

## నన్ను తొలగించడం కుట్రే..

తనపై వేం నరేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కొండల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి కుట్ర చేశారని సురేఖ ఆరోపించారు. అయితే తదుపరి కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. తాను తప్పు చేశాననే భావన లేదన్నారు. తన కుమార్తె కొండా సుస్మిత మాట్లాడిన మాటలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి రాజకీయంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సుస్మిత స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఆమె అభిప్రాయాలను తాము ఖండించాల్సిన అవసరం లేదన్నారు. ఆమెతో తాము మాట్లాడించలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని చాలామంది విమర్శిస్తున్నా.. తన విషయంలోనే ఎందుకు ఇంత తీవ్రంగా స్పందించారో సీఎం ఆత్మపరిశీలన చేసుకోవాలని సురేఖ అన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారిలో తామే ముందున్నామని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత తాను ఎక్కువగా అభిమానించింది రేవంత్‌రెడ్డినేనని చెప్పారు. ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన లేదని సురేఖ స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై తమకు అభిమానం ఉందన్నారు. 2018లో కూడా ఇదే “దుష్టశక్తులు” తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నాయని, అందుకే అప్పట్లో బీఆర్ఎస్ వైపు చూడాల్సి వచ్చిందని చెప్పారు. అన్ని విషయాలను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వివరించినట్లు వెల్లడించారు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, ‘బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా’ అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు.

తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉందని అన్నారు. మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్‌డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు. తన శాఖలోని అంశాలపై కడియం శ్రీహరి జోక్యం చేసుకున్నారని, తన శాఖలోని అధికారులతో కడియం సమీక్షలు నిర్వహించారని తెలిపారు.మంత్రులందరూ సంతోషంగా ఉన్నారా? గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని సురేఖ కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ సంతోషంగా లేరనే విషయం అందరికీ తెలుసనని తెలిపారు. ఇప్పటికైనా అందరూ బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు.

## వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓడించడం ఖాయం

మోసం చేసిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం మెదక్ జిల్లా కౌడిపల్లిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను ఎండగతూ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ సమరభేరి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి బాండ్ పేపర్లు రాసిచ్చి వెయ్యి రోజులైనా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. పింఛన్ రూ.4వేలు. రైతుబంధు రూ.15వేలు, అక్కాచెల్లెళ్లకు నెలకు రూ.2,500, విద్యార్థులకు భరోసా కార్డులు, ఆడపిల్లలకు స్కూటీలు, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. వెయ్యి రోజులైనా ఏ ఒక్క హామీకి అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమలు చేస్తున్నదని చెప్పారు.

కేసీఆర్ పథకాలను రద్దు చేస్తున్నారు..

కేసీఆర్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలను రద్దు చేసేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కేసీఆర్ 60లక్షల మందికి రైతుబీమా ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఆగస్టు 13 వరకు ప్రీమియం కట్టకపోవడంతో రైతుబీమా బంద్ అయిందని, కరువు వచ్చినా, కరోనా వచ్చిన పెద్ద నోట్లు రద్దయినా కేసీఆర్ రైతుబంధును ఆపలేదని పేర్కొన్నారు. రైతు బంధు ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని ఎగ్గొట్టి, రైతులకు ఇవ్వాల్సిన రూ.29 వేల కోట్ల రైతు బంధును లూటీ చేశారని నిప్పులచెరిగారు.

వ్యవసాయానికి 10గంటలే కరెంట్ సరఫరా

కేసీఆర్ హయాంలో రైతులకు 24గంటల కరెంట్ సరఫరా చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు 10గంటలకు మించి ఉండటం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతులకు ఎలాంటి ఎరువుల సమస్య లేకుండా సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో యాప్‌ల పేరుతో రైతుల చెప్పులను లైన్‌లో పెట్టి ఏడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రూ.900 ఉన్న డీఏపీ బస్తాను కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2,100 చేసిందని విమర్శించారు.

## నిజమైన ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేశారు
## వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

అమరావతి,సెప్టెంబర్3 ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా పక్కనపెట్టి కేవలం ప్రచార ఆర్భాటాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తోనే ముఖ్యమంత్రి కాలం వెళ్లదీస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఇంకా ఏమాత్రం పూర్తి కాకపోయినా, అన్నీ పూర్తయినట్లు చిత్రీకరిస్తూ ప్రజలను దారుణంగా మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖప ట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్నాథ్ మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడానికి కూటమి ప్రభుత్వం అంగీకరించడం ద్వారా రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులను దారుణంగా వంచించిందని విమర్శించారు.

# భీమ్‌రెడ్డిపై ఈడీ మనీలాండరింగ్ కేసు

**బినామీల పేర్లతో 20కి పైగా చర, స్థిరాస్తులు**

**పలు ప్రాంతాల్లో భారీగా బినామీ ఆస్తులు**

**పక్కా ఆధారాలు సేకరిస్తున్న అధికారులు**




హైదరాబాద్,సెప్టెంబర్3 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌కు గురైన డీఎస్పీ భీమ్‌రెడ్డిపై, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. అక్రమ ఆస్తులను కూడబెట్టిన కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు గతనెల 6న డీఎస్పీ భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్ట్ అనంతరం ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో కీలకమైన అస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భీమ్‌రెడ్డి విధి నిర్వహణలో ఉండగా అక్రమ మార్గాల్లో దాదాపు రూ.150 కోట్ల విలువైన ఆస్తులను సంపాదించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయనతో పాటు బీనామీల పేర్లతో 20కి పైగా చర, స్థిరాస్తులు కల్గి ఉన్నట్లు అధికారులు గుర్తించారు.భీమ్‌రెడ్డి సంపాదించిన ఈ భారీ అస్తులు కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా పలు ప్రాంతాల్లో విస్తరించి ఉన్నట్లు తేల్చారు. మణికొండ, గచ్చిబౌలి, తెల్లాపూర్, పటాన్‌చెరు, నాగోలు, మోమిన్‌పేట్, జహీరాబాద్, కర్ణాటకలోని బెంగళూరులోనూ ఖరీదైన ఆస్తులను గుర్తించారు. ఈ ఆస్తుల్లో సింహభాగం నేరుగా ఆయన పేరు మీద కాకుండా బినామీల పేర్లపై కొనుగోలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఏసీబీ దర్యాప్తులో భారీగా బినామీ ఆస్తులు బయటపడటంతో ఈ అంశంపై ఈడీ దృష్టిసారించింది. అవినీతి ద్వారా అక్రమంగా సంపాదించిన మనీలాండరింగ్ ఏ విధంగా మళ్లించారనే కోణంలో ఈడీ అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు. ఆస్తుల కొనుగోలు తీరు, భారీ నగదు లావాదేవీలు, ఆ నిధుల మూలాలపై పక్కా ఆధారాలను ఈడీ అధికారులు సేకరిస్తున్నారు.ఈడీ దర్యాప్తు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే భీమ్‌రెడ్డితో పాటు ఆయన బినామీలకు కూడా ఈడీ అధికారులు విచారణ నిమిత్తం నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం భీంరెడ్డి నివాసముంటున్న విల్లాను 2024లో రూ.4.5 కోట్ల రిజిస్ట్రేషన్ వాల్యూతో కొనుగోలు చేసినప్పటికీ ఇంకా రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేదని కొద్ది రోజుల క్రితం నిర్వహించిన సోదాల్లో ఏసీబీ గుర్తించింది. గచ్చిబౌలి జయభేరి పైన్ వ్యాలీలోని 3400 చదరపు అడుగుల క్రాంతి సియోన్ అపార్ట్?మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌ను బినామీ విష్ణువర్ధన్ రెడ్డి పేరుతో కొనుగోలు చేయించినట్లు ఏసీబీ గతంలో తెలిపింది. 2023లో పటాన్‌చెరు డీఎస్పీగా పని చేస్తున్న సమయంలో ముత్తంగిలో రెండు ఇళ్లు కొనుగోలు చేసి బినామీ ఇంద్రకరణ్‌రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించినట్లుగా తేలింది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న కారు సురేశ్? అనే బినామీ పేరుతో కొనుగోలు చేసినట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించింది. 2007లో గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని 244 గజాల ప్లాటును తన తండ్రి పేరుతో కొనుగోలు చేయించి, 2010లో గిఫ్ట్ సెటిల్ మెంట్ ద్వారా తిరిగి తన పేరుకు మార్చుకున్నాడు. 2012లో ఓ ఇంటిని రూ.45 లక్షలకు కొని అదే స్థలంలో జీ-ప్లస్ 12తో పాటు పెంట్ హౌస్ నిర్మించి తన ఆధీనంలోనే ఉంచుకున్నాడు. బిల్లులు ఇప్పటికీ భీంరెడ్డి పేరుతోనే చెల్లిస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది.

## ఆకాశ్ ఆనంద్ ఇంకా పరిణతి చెందలేదు

**బీఎస్పీ పార్టీ అధినేత్రి మాయావతి**




న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3(ఆర్ఎన్ఎ): బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అధినేత్రి మాయావతి తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్ద బాధ్యతలు చేపట్టే స్థాయిలో ఆయన ఇంకా పరిణతి సాధించలేదని స్పష్టం చేశారు. దీంతో వచ్చే ఏడాది జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఆకాశ్ ఆనంద్ పార్టీని నడిపించే అవకాశం లేదనే సంకేతాలు వెలువడ్డాయి. బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జాతీయ కమిటీ సమావేశంలో మాయావతి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆకాశ్ ఆనంద్ పార్టీలో కొనసాగుతారని, అయితే ప్రస్తుతం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం సరికాదని చెప్పారు. పరిస్థితులను ఆయన పరిణతితో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. "ఆకాశ్ ఆనంద్ పార్టీలో పనిచేయడానికి నేను అనుమతించాను. అయితే ఈ విషయంలో ఆయన మరింత పరిణతి సాధించాలి. అప్పటివరకు ఆయనకు ముఖ్యమైన పార్టీ బాధ్యతలు అప్పగించడం సముచితం కాదు" అని మాయావతి పేర్కొన్నారు. పార్టీని కాపాడుకోవడంతో పాటు ప్రజలకు మరింత చేరువ కావడంపై దృష్టి పెట్టాలని ఆమె పార్టీ నేతలకు సూచించారు. ప్రత్యర్థులు లంచాలు, బెదిరింపులు, వివక్ష వంటి మార్గాలతో బీఎస్పీని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మాయావతి వ్యాఖ్యల తర్వాత ఆకాశ్ ఆనంద్ తన 'ఎక్స్' ప్రొఫైల్‌ను కూడా మార్చారు.

గతంలో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఉన్న ఆయన ఇప్పుడు తన ప్రొఫైల్‌లో 'బీఎస్పీ కార్యకర్త'గా పేర్కొన్నారు. దీంతో ఆయన మద్దతుదారుల్లో నిరాశ వ్యక్తమైంది. ఆకాశ్ ఆనంద్‌ను 2025 ఆగస్టులో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా నియమించారు. దీంతో ఆయన మాయావతి తర్వాత పార్టీలో కీలక నేతగా ఎదుగుతున్నారనే అంచనాలు ఏర్పడ్డాయి. యువతను బీఎస్పీ వైపు తీసుకురావడంతో పాటు యూపీలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారని అప్పట్లో మాయావతి ప్రకటించారు. తాజా పరిణామాలతో ఆ అంచనాలపై అనిశ్చితి నెలకొంది.

## పంజాబ్ సీఎంపై బీజేపీ సంచలన ఆరోపణలు

- **5 కోట్లకు రేప్ కేసులు సెటిల్ చేస్తున్నారు**
- **ఆడియో క్లిప్‌లను విడుదల చేసిన బీజేపీ**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 పంజాబ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆయన భార్య గురుప్రీత్ కౌర్‌పై బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. మధ్యవర్తుల ద్వారా అత్యాచారం కేసులను రూ.5 కోట్లకు సెటిల్ చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ గురువారం మీడియా సమావేశంలో ఈ ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కొన్ని ఆడియో క్లిప్‌లను కూడా భండారీ విడుదల చేశారు. అందులో ఓ వ్యక్తి తన రాజకీయ పలుకుబడిని ప్రస్తావిస్తూ అత్యాచారం, ఇతర క్రిమినల్ కేసులను పరిష్కరించగలమన్నట్లు మాట్లాడుతున్నారని బీజేపీ తెలిపింది. అయితే ఈ ఆడియోలో భగవంత్ మాన్, గురుప్రీత్ కౌర్ పేర్లు ఎక్కడా ప్రస్తావనకు రాలేదు. ఆ క్లిప్‌ల ఆధారంగానే సీఎం పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని బీజేపీ పేర్కొంది. ఈ వ్యవహారం ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ గుర్విందర్ సింగ్ చాహల్ కేసుతో ముడిపడి ఉంది. ఓ మహిళను అపహరించి అత్యాచారం చేశారనే ఆరోపణలపై చాహల్‌ను పంజాబ్ పోలీసులు కొన్ని నెలల క్రితం అరెస్టు చేశారు. అయితే ఈ వారం ప్రారంభంలో ఆయన్ను పోలీసులు విడుదల చేశారు. దీనిపై కూడా రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. "భగవంత్ మాన్, ఆయన భార్య మధ్యవర్తుల ద్వారా డబ్బులు వసూలు చేస్తూ కేసులను సెటిల్ చేస్తున్నారని" భండారీ ఆరోపించారు. రూ.5 కోట్లకు అత్యాచారం కేసులను పరిష్కరిస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నివాసం నుంచే ఇలాంటి వ్యవహారాలు నడుస్తున్నాయా? అని బీజేపీ ప్రశ్నించింది. ఈ ఆరోపణలపై పంజాబ్ ప్రభుత్వం, భగవంత్ మాన్ నుంచి తక్షణ స్పందన వెలువడినట్లు సమాచారం లేదు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసింది.

## ఈడీ చేతికి వివేకా హత్య కేసు

**దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ -కేసులో దస్తగిరి వాంగ్మూలం రికార్డు**



అమరావతి,సెప్టెంబర్3 మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీవ్రతరం చేసింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి మధ్య జరిగిన భారీ ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని విచారిస్తున్నారు. వివేకా హత్య వెనుక ఆర్థిక మూలాలను, మనీ లాండరింగ్ కోణాన్ని వెలికితీసేందుకు ఈడీ ఈ దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య వెనుక ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలతో పాటు మరికొందరి మధ్య రూ. 40 కోట్ల డీల్ జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఈడీ అధికారులు దస్తగిరిని ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత అనుమానాస్పదంగా జరిగిన బ్యాంకు లావాదేవీల చిట్టాను బయటకు తీస్తున్నారు. అధికారుల ఆదేశాల మేరకు దస్తగిరి తన బ్యాంకు ఖాతాల స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరయ్యారు.

## చంద్రబాబు అపర భగీరథుడు:

**మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ**




అమరావతి,సెప్టెంబర్3 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ అపర భగీరథుడిగా అభివర్ణించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం జలాలను మళ్లించి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ప్రశంసించారు. కాకినాడ జిల్లా కత్తిపూడి సమీపంలో పోలవరం ఎడమ కాలువ జలాలకు ఈరోజు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వర్మ... చంద్రబాబు చేపట్టిన పాదయాత్రలోనే పురుషోత్తపట్నం ప్రాజెక్టు ఆలోచన రూపుదిద్దుకుందని గుర్తుచేశారు. ఆ తర్వాత రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేశారని, పిఠాపురంలోనే దీనికి శంకుస్థాపన జరిగిందని వివరించారు. ఈ ప్రాజెక్టు పనులను అడ్డుకోవడానికి, నిలిపివేయడానికి గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏకంగా కేంద్రానికి లేఖలు రాశారని మండిపడ్డారు. గతంలో పట్టిసీమ ప్రాజెక్టును తలపెట్టినప్పుడు జగన్ మోహన్ రెడ్డి వెకిలి నవ్వులు నవ్వారని, సుజల స్రవంతి ప్రాజెక్టును సైతం అడ్డుకుని ఉత్తరాంధ్రకు తీవ్ర ద్రోహం చేశారని నిప్పులు చెరిగారు. చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అసూయతోనే పురుషోత్తపట్నం పనులను వైసీపీ హయాంలో పక్కనబెట్టారని విమర్శించారు. పురుషోత్తపట్నం ప్రాజెక్టు వల్ల ఏలేరు ఆయకట్టు పరిధిలోని ఐదు నియోజకవర్గాల రైతులకు నిరంతర సాగునీరు అందుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాల్లో రెండు పంటలకు అవసరమైన నీరు సమకూరుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పురుషోత్తపట్నం నుంచి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా 3,400 క్యూసెక్కుల నీరు అనకాపల్లికి చేరుకుందని, గ్రావిటీ ద్వారా తుని ప్రాంతానికి కూడా సాగునీరు సమృద్ధిగా వెళ్తోందని తెలిపారు.

## నిజమైన ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేశారు

**వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**




అమరావతి,సెప్టెంబర్3 ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా పక్కనపెట్టి కేవలం ప్రచార ఆర్భాటాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తోనే ముఖ్యమంత్రి కాలం వెళ్లదీస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఇంకా ఏమాత్రం పూర్తి కాకపోయినా, అన్నీ పూర్తయినట్లు చిత్రీకరిస్తూ ప్రజలను దారుణంగా మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్నాథ్ మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడానికి కూటమి ప్రభుత్వం అంగీకరించడం ద్వారా రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులను దారుణంగా వంచించిందని విమర్శించారు. సహజసిద్ధంగా గ్రావిటీ ద్వారా రావలసిన నీటిని పంపింగ్ సిస్టమ్ ద్వారా తెచ్చి, ఏదో గొప్ప ఘనత సాధించినట్లు ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వ డ్రామాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. పోలవరం కాలువల నిర్మాణంలో చంద్రబాబు నాయుడి పాత్ర ఏమీ లేదని... దివంగత వైఎస్సార్, వైసీపీ అధినేత జగన్ హయాంలోనే మెజారిటీ పనులు పూర్తయ్యాయని చెప్పారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించినట్లే... చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును తన స్వార్థ రాజకీయాలు, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం ఒక 'ఏటీఎం'లా వాడుకుంటున్నారని అమర్నాథ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

నిజమైన ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేసి, సొంత అనుకూల వర్గాలకు పనులు కట్టబెడుతూ, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో విద్యా, వైద్య రంగాల పురోగతికి జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే పునాదులు పడ్డాయని గుర్తుచేసిన ఆయన, కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచార ఆర్భాటాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

## నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరట

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3 న్యాయ విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే చట్టపరమైన అధికారం భారత బార్ కౌన్సిల్ (బీసీఐ)కు లేదని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ఈ మేరకు నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరటనిస్తూ కీలక తీర్పు వెలువరించింది. బీసీఐ అధికార పరిధి కేవలం న్యాయవాదులుగా నమోదైన వారికి మాత్రమే పరిమితమని, విద్యార్థి దశలో ఉన్నవారికి ఇది వర్తించదని ధర్మాసనం తేల్చి చెప్పింది. నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు లేఖ రాశారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన బీసీఐ ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా, మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నల్సార్ వైస్-ఛాన్సలర్‌ను ఆదేశించారు. అంతటితో ఆగకుండా, నల్సార్ 2026 బ్యాచ్‌కు చెందిన ఏ విద్యార్థినీ న్యాయవాదిగా నమోదు చేసుకోవద్దని దేశంలోని అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు రావడంతో మనన్ కుమార్ మిశ్రా ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ, ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా బీసీఐ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టిన ధర్మాసనం, విద్యార్థులపై చర్యలు తీసుకునే అధికారం బీసీఐకి లేదని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో నల్సార్ విద్యార్థులకు పెద్ద ఉపశమనం లభించింది.

## వరదల్లో 91 ఏళ్ల ఓ వృద్ధురాలి పోరాటం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3: నేపాల్‌ను అతలాకుతలం చేస్తున్న వరదల్లో 91 ఏళ్ల ఓ వృద్ధురాలి పోరాటం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. మెడ వరకు బురదలో కూరుకుపోయి, జేసీబీ స్కూప్‌లో కూర్చుని ఉన్న గుణ మాయ బోహరా చిత్రం, ఈ విపత్తులో ఆశకు, మొక్కవోని సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. నువాకోట్‌లోని దేవీఘాట్‌లో ఉన్న 'సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫౌండేషన్' వృద్ధాశ్రమంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఆశ్రమంలోని వారు అల్పాహారం తీసుకుంటున్న సమయంలో ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. చాలా మంది పై అంతస్తులకు పరుగులు తీసినప్పటికీ, కొందరు తప్పించుకోలేక పోయారు. ఈ దుర్ఘటనలో ఏడుగురు వృద్ధులు ప్రాణాలు కోల్పోయారు. కింది అంతస్తులోని గదిలో ఉన్న గుణ మాయ బోహరా, వరద నీరు వేగంగా గదిలోకి వస్తున్నా ధైర్యం కోల్పోలేదు. కాళ్లకు సంబంధించిన అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, కిటికీ తలుపులు తెరిచి, దాదాపు రెండు నుంచి మూడు గంటల పాటు బురద నీటిలో తన తలను పైకి ఉంచి ప్రాణాలతో నిలిచారు.

## డీజేయూ తెలంగాణ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ బరిగెల శివ



లిఅభ్యుదయం ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 3: డెమోక్రాటిక్ జర్నలిస్ట్స్ యూనియన్ (డీజేయూ) తెలంగాణ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ కన్వీనర్‌గా జై భీమ్ టీవీకి చెందిన డాక్టర్ బరిగెల శివను నియమించినట్లు యూనియన్ ప్రకటించింది. డీజేయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బళ్ళ రాధాకృష్ణ, వ్యవస్థాపక సభ్యుడు మరిదు ప్రసాదబాబు సంయుక్తంగా కమిటీ సభ్యుల నియామకాలను ప్రకటించారు. జర్నలిజం రంగంలో ప్రజా, సామాజిక సమస్యలపై స్పందిస్తూ పనిచేస్తున్న డాక్టర్ బరిగెల శివకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా ఉరిటి హిమబిందు (ఐ న్యూస్), కొత్త కల్పన (ఇండియన్ రిపబ్లిక్ టీవీ), ఎం.ఎస్. ఆనందరావు (6 టీవీ), వి. జ్యోతిబసు (రాజ్ న్యూస్), వన్నాల వేణు (జీ టీవీ), డి.ఆర్.కె. రాజు (సాక్షి దినపత్రిక), విజయ్ సాధు (డయల్ న్యూస్), స్టాలిన్ మర్లపాటి (నేషనలిస్ట్ హబ్)లను నియమించినట్లు డీజేయూ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణ, సంక్షేమం, చిన్న మరియు స్వతంత్ర మీడియా సంస్థలకు ప్రోత్సాహం వంటి అంశాలపై అడ్‌హాక్ కమిటీ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని యూనియన్ నాయకులు సూచించారు.జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేయడం, మీడియా రంగం సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయడం కమిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డాక్టర్ బరిగెల శివకు కొత్త బాధ్యతలు దక్కడంపై జై భీమ్ టీవీ, జై భీమ్ న్యూస్ కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## రెడ్ల నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**సెప్టెంబర్ 8న ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిర్వహణ**






అభ్యుదయం ప్రతినిధి, హైదరాబాద్:లి (సెప్టెంబర్ 03):
తెలంగాణ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో రెడ్డి జేఏసీ, ఐక్యవేదిక, రెడ్డి జాగృతి, రెడ్డి సంఘం తెలంగాణ సంయుక్తంగా నిర్వహించనున్న రెడ్ల నిరసన దీక్ష పోస్టర్‌ను పాపిరెడ్డి నగర్‌లోని రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో ఆవిష్కరించారు.
రెడ్డి జాగృతి రాష్ట్ర నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎసిరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణ రెడ్డి సమక్షంలో చైర్మన్ దొడ్ల రామిరెడ్డి, అధ్యక్షుడు ఎసిరెడ్డి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి తదితరులు పోస్టర్‌ను ఆవిష్కరించారు.సెప్టెంబర్ 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. రెడ్డి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, డిమాండ్ల సాధన కోసం ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.రూ.1,000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్‌కు పాలకమండలి ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాల స్థలాన్ని తిరిగి రెడ్డి బంధువులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. నిరసన దీక్షలో రెడ్డి సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, వంగూరి శరత్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, నర్సిరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజి రెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 5న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం భారీ ర్యాలీ

హనుమకొండ సెప్టెంబర్ 03
విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 5న హనుమకొండలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ యువజన విభాగాల ఆధ్వర్యంలో ఏకశిల పార్క్ నుంచి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
ర్యాలీకి సంబంధించిన నిరసన పోస్టర్‌ను బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల చెల్లింపులతో పాటు ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి వంటి అంశాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైందని ప్రశ్నించారు. ప్రతి విద్యార్థినికి ఉచిత స్కూటీ అందిస్తామని ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.విద్యార్థులు, నిరుద్యోగ యువత



సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ఈ నెల 5వ తేదీలోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం విద్యార్థులు, యువత తరఫున తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
“1000 రోజుల కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు, యువతకు హామీలు కాదు.. మోసాలే మిగిలాయి” అనే నినాదంతో పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల మాజీ కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు దాస్యం విజయ్ భాస్కర్, జోరిక రమేష్, సోదా కిరణ్, నర్సింగ్, బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, జిల్లా కోఆర్డినేటర్లు లంక రాజగోపాల్, గంద్రకోట రాకేష్ యాదవ్, బీఆర్ఎస్వీ నాయకులు కలకోట్ల సుమన్, కందికొండ తిరుపతి, రాసూరి, స్నేహితు సిద్దు, ఇస్మాయిల్, భార్గవ్ తదితరులతో పాటు బీఆర్ఎస్ యువజన నాయకులు రామ్మూర్తి, కేసోజు ప్రణయ్, మహమూద్, వినీల్ రావు, సృజన, సందీప్, ఉదిత్ తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల ప్రజాపాలనలో వరంగల్ పశ్చిమ అభివృద్ధికి కొత్త దిశ

- **గత పదేళ్లలో జరగని అభివృద్ధిని రెండున్నరేళ్లలో కళ్లముందు చూపించాం: ఎమ్మెల్యే నాయిని..**
- **ఘనంగా డీసీసీ భవన్ ఎదుట 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు...**
- **భానసంచా పేల్చి,స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్న ఎమ్మెల్యే నాయిని ,డీసీసీ అధ్యక్షులు..**

హనుమకొండ సెప్టెంబర్ 03
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టీపీసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుని వేడుకలు నిర్వహించారు.
అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గత పదేళ్లలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే ప్రజల కళ్లముందు నిలబెట్టిందని అన్నారు. గత పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు ఉన్న స్పష్టమైన వ్యత్యాసాన్ని ప్రజలు స్వయంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు.
ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, వెయ్యి రోజుల కాలంలో అనేక కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే తెలిపారు. వరంగల్ విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మాస్టర్ ప్లాన్, కాలేజీలు, కలెక్టరేట్, పాలిటెక్నిక్ కళాశాల ,ఐటీఐ కళాశాల అభివృద్ధి --బల్దియా పరిధిలోని ప్రధాన రహదారులు తదితర అభివృద్ధి పనులు వరంగల్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని





చెప్పారు.
గతంలో కేవలం శిలాఫలకాలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, ప్రారంభోత్సవాల పేరుతో హడావుడి చేయడం తప్ప ప్రజలకు కనిపించే స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే విమర్శించారు. “మేము శిలాఫలకాల కోసం కాదు.. కళ్లముందు కనిపించే అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం” అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ అభివృద్ధికి అవసరమైన నిధులను తీసుకురావడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. వరంగల్ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.
మేం సముద్రాన్ని తీసుకొస్తామని చెప్పలేదు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. డబుల్ బెడ్రూం ఇళ్లలో కూర్చోబెట్టి వైఫై ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టలేదు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాం అని అన్నారు.
గత పాలనలో చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ చేశారు. గత పదేళ్లలో వరంగల్ జిల్లాకు ఎన్ని నిధులు తీసుకొచ్చారు? కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండున్నరేళ్లలో ఎన్ని నిధులు తీసుకొచ్చింది? ఆ లెక్కలు ప్రజల ముందుంచితే చాలు అని అన్నారు.
విమర్శలు, ధర్నాలు, ఆందోళనలతో రాజకీయ హైప్ సృష్టించడం సులభమే కానీ, తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపించే ధైర్యం తమకు ఉందని చెప్పారు. అభివృద్ధి పనుల్లో ఇంకా చేయాల్సినవి ఉన్నాయని, మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.
ప్రతిపక్షాలు తమ పాలనలో జరిగిన అభివృద్ధిని చూపించకుండా, ప్రభుత్వం చేస్తున్న పనుల్లో ఇంకా పూర్తికాని కొద్దిపాటి అంశాలనే పదేపదే ప్రస్తావిస్తున్నాయని విమర్శించారు. మేము చేసిన 80 శాతం పనులను చూపించే ధైర్యం వారికి లేదు. చేయాల్సి ఉన్న మిగిలిన 20 శాతం పనుల గురించే మాట్లాడుతున్నారు అని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నీతి, నిజాయితీ, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తుందని, ప్రజల సమస్యలపై పోరాడే స్వేచ్ఛను కల్పిస్తున్నామని అన్నారు.వరంగల్ జిల్లా ప్రజలే గత పాలనకు, ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసానికి ప్రత్యక్ష సాక్షులని అయన అన్నారు.
గతంలో ఏం జరిగింది.. నేడు ఏం జరుగుతోంది అనేది మేము చెప్పాల్సిన అవసరం లేదు. అభివృద్ధిని మీ కళ్లముందే చూపిస్తున్నాం. ప్రజలే దీనికి సాక్షులు అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మాజీ కార్పొరేటర్ లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాక్ఫ్ ప్రొడక్షన్ కమిటీ సభ్యుడు అడ్వకేట్ హుస్సేన్‌కు సన్మానం

అభ్యుదయం ప్రతినిధి, హైదరాబాద్:లి (సెప్టెంబర్ 03):-మేడ్చల్ జిల్లా వాక్ఫ్ ప్రొడక్షన్ కమిటీ సభ్యుడిగా ఇటీవల నియమితులైన అడ్వకేట్ హుస్సేన్‌ను మూసాపేట్ డివిజన్‌లో ఘనంగా సన్మానించారు.
మూసాపేట్ చౌరస్తా మసీదు ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా, సీనియర్ నాయకుడు నవాజ్ పాషా, వారి మిత్రబృందాలు అడ్వకేట్ హుస్సేన్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా అడ్వకేట్ హుస్సేన్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తానని అన్నారు. కమిటీ సభ్యుడిగా బాధ్యతాయుతంగా పనిచేసి, వాక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.
కార్యక్రమంలో యూసఫ్ పాషా, ఖాజా అర్షద్, సోను, జకీర్, అమీర్, మౌలానా, పి. మధు, కె. రాము, మూసాపేట్ డివిజన్ యువ నాయకులు, సీనియర్ నాయకులు, సేవాదళ్ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# కాంగ్రెస్ 1000 రోజుల పాలన.. 1000 అబద్ధాల దగా పాలన

- 6 గ్యారంటీలు.. 420 హామీల అమలేది? ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతల అరెస్ట్
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



హనుమకొండ సెప్టెంబర్ 02 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. ఇది కాంగ్రెస్ 1000 రోజుల ప్రజాపాలన కాదని, 1000 అబద్ధాల దగా పాలన అని మండిపడ్డారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులను హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, శాంతియుతంగా నిరసన చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? హామీలను అమలు చేయడం చేతకాక ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదు" అని వినోద్ కుమార్ అన్నారు. శాసనసభలోనూ ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చ జరగాలి ప్రతిపక్ష నాయకులు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను లేవనెత్తడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని ఆయన అన్నారు. గతంలో ఎన్టీ రామారావు, జయలలిత, కరుణానిధి వంటి అనేక మంది నాయకులు కూడా ప్రజా సమస్యలపై శాసనసభల్లో గట్టిగా తమ వాణిని వినిపించారని గుర్తుచేశారు. కాబట్టి నేడు ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తే దానిని తప్పుబట్టడం సరికాదన్నారు.

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులు, అరెస్టులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, శాంతియుత నిరసనలకు అనుమతి ఇవ్వాలని, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

- ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




మంగపేట సెప్టెంబర్ 02
పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 14 ల్యాప్‌టాప్‌లతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. ఉన్నత చదువులకు వెళ్లినప్పుడు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే వాటి వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినులు కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు 14 ల్యాప్‌టాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కన్నాయిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి వరకు చదివి, అనంతరం జవహర్‌నగర్‌లో ఇంటర్ విద్యను అభ్యసించిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పట్టుదలతో చదవాలని, పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులకు, విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

విద్యాలయంలో భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, నీటి సరఫరా, ఇతర సౌకర్యాల గురించి మంత్రి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే సంకోచించకుండా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగలు లేదా రాత్రి వేళల్లో ఉపాధ్యాయులకు తెలియజేయకుండా ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. చదువుతోపాటు శారీరక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సమష్టిగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలంలో కూరగాయల పెంపకంపై అవగాహన పెంచుకోవడంతోపాటు జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు.

# ఓటర్ల నోటీసుల విచారణకు ప్రత్యేక కేంద్రాలు

- మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలోని ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- అక్టోబర్ 18 వరకు కొనసాగనున్న విచారణ ప్రక్రియ
- అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా జాబితాలో చోటు కోల్పోవద్దు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విచారణ కేంద్రం పరిశీలన



హనుమకొండ, సెప్టెంబర్ 1
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై విచారణ నిర్వహించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తెలిపారు. ఈ విచారణ ప్రక్రియ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఏఈఆర్ఓ విచారణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మొత్తం 50 విచారణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోనే ఐదు, ఆరు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన విచారణలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరుకావాలిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ కింద నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని సూచించారు.

ఎన్నికల సంఘం సూచించిన సంబంధిత ధ్రువపత్రాలతో విచారణ కేంద్రాలకు హాజరై ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలకు అవసరమైన పత్రాలను సమర్పించాలని పేర్కొన్నారు. విచారణకు హాజరైన నో మ్యాపింగ్, అనామలీస్ జాబితాలోని ప్రతి ఓటరు సమర్పించిన పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు హాజరు రిజిస్టర్‌లో సంతకం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోజువారీగా వచ్చిన దరఖాస్తులు, విచారణలను అదే రోజు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలి

విచారణ ప్రక్రియలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. షెడ్యూల్ ప్రకారం నోటీసులు సర్వ్ చేయడం, ఓటర్ల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించడం, వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం వంటి ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు.

### ఒక్క అర్హుడి ఓటు కూడా తప్పిపోవద్దు

అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు కూడా తుది ఓటర్ల జాబితాలో చోటు కోల్పోకుండా అవసరమైన పత్రాలను సమర్పించేలా ఓటర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు అర్హులైన వారు ధ్రువపత్రాలతో విచారణకు హాజరయ్యేలా సహకరించాలని సూచించారు. తద్వారా తుది ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా రూపొందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఈఆర్వో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, హనుమకొండ ఏఈఆర్ఓ తహసిల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# తండాల్లో 'మైనింగ్ మాఫియా' దందా..!

- వందల ఎకరాల్లో ఎర్రమట్టి తవ్వకాలు.. ఐరన్ ఓర్ పేరుతో అక్రమ తరలింపు జరుగుతోందని రైతుల ఆరోపణ
- జేసీబీలతో భారీ గుంతలు.. సాగుకు పనికిరాకుండా భూములు
- రాత్రింబవళ్లు లారీల రాకపోకలు.. కంటిమీద కునుకు లేదంటున్న తండావాసులు
- చెరువులు, కుంటల ఆనవాళ్లు కనుమరుగవుతున్నాయని ఆవేదన
- వారసత్వ భూమికి తమకు తెలియకుండానే పట్టా మార్పిడి చేశారని తిప్పని సోదరుల ఫిర్యాదు
- వందల ఎకరాలపై డిజిటల్ సర్వే చేయాలి.. హద్దులు తేల్చాలి
- అక్రమ తవ్వకాలు, ఖనిజ రవాణాపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్
- తప్పుగా నమోదైన పట్టాలుంటే రద్దు చేసి తమ భూములకు రక్షణ కల్పించాలని రైతుల వేడుకోలు

– ములుగు
ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపురం, సోమ్లాతండా పరిసరాల్లో విలువైన ఖనిజ సంపదపై అక్రమార్కుల కన్ను పడిందని స్థానిక రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఎర్రమట్టిలో ఐరన్ ఓర్ ఖనిజ నిల్వలు ఉన్నాయంటూ వందలాది ఎకరాల్లో జేసీబీలతో తవ్వకాలు జరిపి, లారీల ద్వారా ముడిసరుకును తరలిస్తున్నారని వారు చెబుతున్నారు. ఈ తవ్వకాల కారణంగా సాగుభూములు భారీ గుంతలుగా మారుతున్నాయని, భూముల హద్దులు చెరిగిపోతున్నాయని, కొన్ని చోట్ల చెరువులు, కుంటల ఆనవాళ్లు సైతం కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న విలేకరుల బృందం సోమ్లాతండా పరిసర ప్రాంతాలను సందర్శించగా పలువురు రైతులు తమ సమస్యలను వివరించారు. తవ్వకాలు జరిగిన ప్రాంతాలు, గుంతలుగా మారిన భూములు, మట్టి తరలింపునకు ఉపయోగిస్తున్న మార్గాలను చూపిస్తూ తమకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు.

### ఎర్రమట్టి మాటున ఖనిజ సంపద..?

రామచంద్రాపురం శివారులో విస్తరించి ఉన్న భూముల్లో ఎర్రమట్టితో పాటు విలువైన ఐరన్ ఓర్ ఖనిజ నిల్వలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ ముడిసరుకును రాత్రి, పగలు తేడా లేకుండా లారీల ద్వారా సిమెంట్ పరిశ్రమలకు తరలిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

అయితే ఈ తవ్వకాలకు, ఖనిజ రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఉన్నాయి? ఎంత విస్తీర్ణంలో తవ్వకాలకు అనుమతి ఇచ్చారు? రవాణా చేస్తున్నది సాధారణ ఎర్రమట్టా? లేక ఖనిజ ముడిసరుకా? సంబంధిత మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

### జేసీబీలతో తవ్వకాలు.. భూముల పరిస్థితి ఏంటి?

ఖనిజ సంపద కోసం పెద్దపెద్ద యంత్రాలతో భూములను లోతుగా తవ్వడంతో సాగుకు అనువైన భూములు భారీ గుంతలుగా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాల సమయంలో భూముల హద్దులు సైతం చెరిగిపోతున్నాయని చెబుతున్నారు. తమ ఆధీనంలో సాగులో ఉన్న భూముల్లో కూడా అనుమతి లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయని పలువురు రైతులు ఆరోపించారు.

తవ్వకాల ప్రభావంతో చిన్న చెరువులు, కుంటలు దెబ్బతిన్నాయని, వ్యవసాయానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. సోమ్లాతండా శివారులోని రామయ్య చెరువు పరిస్థితిని కూడా రైతులు విలేకరుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని కోరుతున్నారు.

### వారసత్వ భూమిపై వివాదం

ఈ ప్రాంతంలోని భూముల వ్యవహారంలో మరో వివాదం కూడా వెలుగులోకి వచ్చింది. సోమ్లాతండా సమీపంలోని సర్వే నంబర్ 3193/2లో తమకు వారసత్వంగా వచ్చిన ఎనిమిది ఎకరాల భూమిని తమకు తెలియకుండానే 2016లో ఇతరుల పేరుపై పట్టా చేయించారని సీఆర్పీఎఫ్ జవాన్ తిప్పని సుధాకర్, ఆయన సోదరుడు తిప్పని శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు.



తమ భూమిని క్యాతం ప్రవీణ్ పేరుపై తమకు తెలియకుండా పట్టా మార్పిడి చేశారని, ఆ పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని తిప్పని సోదరులు కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ భూ వివాదానికి సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, అసలు యాజమాన్యం ఎవరిది? పట్టా మార్పిడి ఏ ఆధారాలతో జరిగింది? నిబంధనలు పాటించారా? అనే అంశాలను తేల్చాలని బాధితులు కోరుతున్నారు.

### 'మా భూములపైనా కన్నేశారు'

తిప్పని సోదరుల భూ వివాదమే కాకుండా పరిసర ప్రాంతాల్లోని పేద రైతుల భూములపైనా అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ కాస్తులో ఉన్న భూముల్లోకి జేసీబీలతో ప్రవేశించి తవ్వకాలు చేస్తున్నారని కొందరు రైతులు విలేకరుల ముందు వాపోయారు.

తమ భూముల విషయంలో ప్రశ్నిస్తే బెదిరింపులకు గురిచేస్తున్నారని కూడా కొందరు రైతులు ఆరోపించారు. ఆర్థిక, ఇతర పలుకుబడుల కారణంగానే తమ ఫిర్యాదులపై అధికారులు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదన్న అనుమానాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఆరోపణల తీవ్రత దృష్ట్యా పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### రాత్రింబవళ్లు లారీల రొద

మరోవైపు మట్టి, ముడిసరుకు రవాణా చేస్తున్న లారీలతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. పగలంతా పనులు చేసుకొని రాత్రి విశ్రాంతి తీసుకుందామంటే తెల్లవారుజాము వరకు లారీల రాకపోకలు, శబ్దాలతో నిద్రపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంపాదకీయం

# కూతురి రాజకీయ భవితవ్యం కోసమే!



నేడు రాష్ట్ర రాజకీయాలు కొండా ఫ్యామిలీ చుట్టూ తిరుగుతున్నాయి. ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. అధిష్టానం ఎటువైపుగా అడుగులు వేస్తుందో అని ఉత్కంటగా ఎదురు చూస్తున్నారు. కానీ కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొండా సురేఖ రాజీనామా వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలని, లేదంటే పార్టీ నుండి బర్తరఫ్ చేస్తామని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేయటంతో కొండా కపుల్ రాజకీయ భవితవ్యం గందరగోళంలో పడింది. కూతురు చేసిన వ్యాఖ్యలు కొండా సురేఖ రాజకీయ జీవితాన్ని మార్చేస్తుంది అన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. చాలా కాలంగా కొండా కపుల్ తమ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో కూడా కొండా సుస్మితకు టికెట్ కావాలని అధిష్టానం మీద ఒత్తిడి తెచ్చారు. కొండా సుస్మిత తన తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచనతో పరకాల నియోజకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. అయితే ఇటీవల సీఎం రేవంత్ పరకాలలో మళ్ళీ టికెట్ రేవూరి ప్రకాష్ రెడ్డికే అని ప్రకటన చేయటంతో సుస్మిత ఆశలమీద నీళ్ళు చల్లినట్టు అయ్యింది. దీంతో పొలిటికల్ ఫ్యూచర్ పైన ఆందోళనలో ఉన్న కొండా సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. సీఎంపై సుస్మిత చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర అలజడి సృష్టించాయి. దీనితో కొండా సురేఖపై షోకాజ్ నోటీసు, పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌లు వచ్చాయి. అయితే కొండా దంపతులు తమ కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తాము బాధ్యులు కాదని, ఆమె స్వతంత్ర వ్యక్తి అని స్పష్టం చేశారు. వారు కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించలేదు. ఒకవేళ అదే చేస్తే కూతురికి రాజకీయంగా అనవసరపు ఇబ్బంది వస్తుందని, కూతురి కోసం పోరాటమే చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తల్లిదండ్రులు తమ బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం తమ పదవి, పార్టీలోని స్థానం, దశాబ్దాలుగా నిర్మించుకున్న రాజకీయ జీవితాన్ని రిస్క్ చేయటం మామూలు విషయం కాదు. కానీ కొండా దంపతులు ఈ రిస్క్ చేశారు. ఏదేమైనా ఎదో ఒక రచ్చతో నిత్యం ప్రజల మధ్యన హాట్ టాపిక్ గా నిలుస్తూ కొత్త రకం ప్రచారానికి తెర తీస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఊపందుకుంటున్నాయి. మంత్రివర్గం నుండి కొండా సురేఖకు ఉద్వాసన పలుకుతున్న క్రమంలో కొండా దంపతుల రాజకీయ భవితవ్యంపైన చర్చ జరుగుతోంది. మొదట నుండి వివాదాస్పదులే అయినప్పటికీ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బలమైన కేడర్, వరంగల్ లో బలమైన పట్టు, ఉన్న మంత్రి కొండా సురేఖ, కొండా మురళీ దంపతులు నూతన రాజకీయ శక్తిగా ఆవిర్భవించేందుకు సమాయత్తమవుతున్నారనే వార్తలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. బీసీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవమే ప్రధాన అజెండాగా వారు ఈ నిర్ణయం తీసుకోబోతున్నారని వారి అనుచరులు, శ్రేయోభిలాషులు చెబుతున్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ఆత్మగౌరవ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా వారు వ్యూహ రచన చేస్తున్నారని సమాచారం. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, పుష్కలమైన ప్రజా మద్దతు, అంగబలం, ఆర్థిక బలం తమకు అనుకూలంగా ఉన్నాయని కొండా దంపతులు భావిస్తున్నారు.ప్రస్తుతం బీసీ మేధావులు, శ్రేయోభిలాషులు, మద్దతుదారులతో విస్తృత స్థాయిలో సమాలోచనలు కొనసాగుతున్నాయి. కొండా దంపతుల నిర్ణయం బీసీల ఏకీకరణకు ఇది మంచి అవకాశం అని వారి మద్దతుదారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీ వర్గాలను ఒకే వేదికపైకి తెచ్చి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించేందుకు ఈ చర్య దోహదపడుతుందని అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో టికెట్లు దక్కక నిరాశలో ఉన్న సమర్థులైన నాయకులకు అవకాశం కల్పించి, వారిని గెలిపించుకునే వ్యూహంతో ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. కోదండరామ్, కవిత, తీన్మార్ మల్లన్న వంటి నాయకులు స్వంత వేదికల ద్వారా గుర్తింపు పొందినట్లే, దశాబ్దాలుగా ప్రజాదరణ ఉన్న తాము కూడా స్వతంత్రంగా ముందుకు రావాలనే ఆలోచన కొండా దంపతుల్లో ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. ప్రకటన అనంతరం నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# విశాఖపట్నం వేదికగా 41వ ఐఏటీఓ జాతీయ వార్షిక సదస్సు

## ఈనెల 10 నుండి 12 వరకు సదస్సు నిర్వహణ-పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



అమరావతి, సెప్టెంబర్ 3: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, స్థానిక పర్యాటక భాగస్వాములకు జాతీయ స్థాయిలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. వెలగపూడి సచివాలయంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈ నెల 10 నుండి 12 వరకు జరగనున్న 41వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ జాతీయ వార్షిక సదస్సు విశేషాలను వివరించారు. దేశవ్యాప్తంగా ప్రముఖ పర్యాటక ప్రతినిధులు, టూర్ ఆపరేటర్లు, హోటల్ నిర్వాహకులు, విధాన నిర్ణేతలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్ర పర్యాటక రంగానికి దక్కిన గొప్ప అవకాశమని మంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 2,068 కి పైగా సభ్యులతో ఇన్-బౌండ్ టూరిజంలో అగ్రగామిగా ఉన్న ఐఏటీఓ, ఏపీ పర్యాటక భాగస్వాముల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టూర్ ఆపరేటర్లు, హోటళ్ళు, పర్యాటక భాగస్వాములు ఐఏటీఓ సభ్యత్వం పొందేందుకు చెల్లించాల్సిన రూ. 10,000 (+ జీఎస్టీ) వన్-టైమ్ అడ్మిషన్ ఫీజును పూర్తిగా రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ రాయితీ 2026 డిసెంబర్ 31 వరకు అందజేసే దరఖాస్తులకు వర్తిస్తుందని వివరించారు. సాధారణంగా ఐఏటీఓ సభ్యులకు రూ. 6,000, సభ్యులు కానివారికి రూ. 8,500 ఉండే సదస్సు రిజిస్ట్రేషన్ ఫీజును ఏపీ ప్రతినిధులకు కేవలం రూ. 3,000 కే నిర్ణయించామన్నారు. అర్హులైన స్థానిక పర్యాటక ప్రతినిధులు ఎటువంటి ప్రాథమిక ప్రవేశ రుసుము చెల్లించకుండా ఐఏటీఓ అధికారిక పోర్టల్ https://iato.in/Register/formద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

ఈ సదస్సుకు దేశ నలుమూలల నుండి 1,000 మందికి పైగా ప్రముఖ ఇన్-బౌండ్ టూర్ ఆపరేటర్లు, డొమెస్టిక్ ట్రావెల్ కంపెనీలు, డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, హోటల్ రంగ ప్రతినిధులు, విమానయాన సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారని దీనివల్ల ఏపీలోని హోటళ్ళు, రిసార్టులు, పర్యాటక ప్రాంతాలను జాతీయ స్థాయిలో ఉచితంగా ప్రచారం చేసుకోవడంతో పాటు, దేశంలోని అగ్రగామి టూర్ ఆపరేటర్లతో నేరుగా వ్యాపార సంబంధాలు నెలకొల్పుకునే అవకాశం లభిస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలోని హోటళ్ళు, రిసార్టుల యాజమాన్యాలు, టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెన్సీలు, హోమ్‌స్టే నిర్వాహకులు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు, టూరిస్ట్ గైడ్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలందరూ ఈ అపూర్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఐఏటీఓ సభ్యత్వం పొందడంతో పాటు సదస్సులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర సహకారంతో ఏపీని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు.

## చట్టబద్ధతోనే దత్తత ప్రక్రియ

### అక్రమ దత్తతకు వీలులేదు- రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పు




హైదరాబాద్,సెప్టెంబర్3 రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమం, పునరావాసానికి సంబంధించిన వ్యవస్థల పనితీరుకు సంబంధించిన వివరాలపై హైకోర్టు బుధవారం ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయ ుసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణలతోపాటు నమోదైన ఎఫ్ఐఆర్‌లలో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది. 2023లో దత్తత తీసుకున్న ఓ చిన్నారిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం.వెంకన్న దంపతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రూల్స్?కు విరుద్ధంగా జరిగిన దత్తతను అనుమతించలేమంటూ పిటిషన్‌ను కొట్టివేయడంతో వెంకన్న అప్పీల్ చేశారు. ఈ పిటిషన్?పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహి యుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్?తో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేందిర బోయిలు వర్చువల్?గా హాజరై సమాధానాలిచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి నివేదిక సమర్పించేందుకు సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డిని అమికస్ క్యూరీగా హైకోర్టు నియమిస్తూ విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## రాష్ట్రంలో మరింత పటిష్టంగా వన్యప్రాణి సంరక్షణ చర్యలు

**వన్య ప్రాణుల మరణాలపై సమగ్ర అధ్యయనం**
**అటవీ శాఖ సలహాదారు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి నేతృత్వంలో కమిటీకి బాధ్యతలు**

మంగళగిరి, సెప్టెంబర్ 3: రాష్ట్రంలో వన్యప్రాణుల సంరక్షణను మరింత బలోపేతం చేసే దిశగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు. ఇటీవల చోటు చేసుకున్న వన్యప్రాణుల మరణాల ఘటనలపై సమగ్ర అధ్యయనం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పులుల మరణాలపై అధ్యయనానికి అటవీశాఖ సలహాదారు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీకి ఆ బాధ్యతలను అప్పగించారు. వన్యప్రాణుల ఆవాసాల నిర్వహణ, రక్షణ చర్యలు, మానవ, వన్యప్రాణి ఘర్షణల నివారణ, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంరక్షణ కార్యక్రమాల ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణకు ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలతో పాటు హనుమాన్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి, ప్రత్యేక పరిస్థితుల్లోనూ జంతువుల సంరక్షణ చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు, వాటి ఫలితాలను శాస్త్రీయంగా విశ్లేషించి, అవసరం ఉన్న చోట మరింత పకడ్బందీగా చర్యలు అమలు చేయాలన్న ఉద్దేశంతో పవన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర అటవీశాఖ సలహాదారు

మల్లిఖార్జునరావు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి రాహుల్ పాండే నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ రాష్ట్రవ్యాప్తంగా వన్యప్రాణుల సంచారం ఉన్న ప్రాంతాలను సందర్శించి, వాటి మరణాలకు దారితీస్తున్న అంశాలు, ఆవాసాల్లో పరిస్థితులు, సంచార మార్గాల్లో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, వేట నిరోధక చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, నీటి వనరుల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది.

## ఉద్యోగుల నిరసన - నల్ల బ్యాడ్జీ లు ధరించి విధులకు హాజరు

**12వ పీఆర్సీ కమిషన్ నియమించాలి**
**కనీసం 30% తగ్గకుండా మధ్యంతర భృతి ప్రకటించాలి**

ఏలూరు, సెప్టెంబర్ 3 ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ రోజు ఏలూరు జిల్లా లోని ఉద్యోగులు అందరు నల్ల బ్యాడ్జీ లు పెట్టుకొని విధులకు హాజరయ్యారు. ప్రతి ఒక్కరు వారి యొక్క వాట్సాప్ (ప్రొఫైల్ ఫోటో) లో "సీఎం సార్, మా డబ్బులు మాకివ్వండి" అని నిరసన తెలియజేయడం తో పాటు మధ్యాహ్న బోజన విరామ సమయంలో ఉద్యోగులు ఏలూరు జిల్లా కలక్టర్ కార్యాలయము, జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నిరసనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఛైర్మన్ కె. రమేష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు గడుస్తున్నా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 12వ పీఆర్సీ కమిషన్ నియమించాలి2023 జూలై నాటికే వేయాల్సిన 12వ పీఆర్సీ కమిషన్‌ను మూడేళ్లు దాటినా ప్రభుత్వం ఇప్పటివరకు నియమించలేదు. దీనిని వెంటనే ఏర్పాటు చేసి, ఉద్యోగులకు కనీసం 30% తగ్గకుండా మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలి. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన బకాయి డీఏలను (పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు ) వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగులకు రావాల్సిన రూ. 40 వేల కోట్ల పైన ఉన్న బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం స్పష్టమైన రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేసారు. అలాగే ప్రస్తుత ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులు ఏ ప్రైవేట్ ఆసుపత్రిలోనూ పని చేయడం లేదు. సీపీఎస్ రద్దు హామీ ఏమైందన్న నేతలు ఇప్పటికైనా స్పందించి ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకొని ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమములో జనరల్ సెక్రెటరి బి. రాంబాబు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఎ. ప్రమోద్ కుమార్, మహిళా విభాగము చైర్ పర్సన్ శ్రీమతి గీతిక, వ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రవిచంద్ర, గ్రామా వార్డ్ సచివాలయ ఉద్యోగుల సంఘ నేతలు, క్లాసు -4, పెన్షనర్స్ అసోసియేషన్, డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు.

# బంగారం యూటర్న్.. భారీగా పెరిగిన ధరలు



బంగారం యూటర్న్.. భారీగా పెరిగిన ధరలు భారత్‌లో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. గత మూడు రోజులుగా వరుసగా పతనమైన ధరలు నేడు ఒక్కసారిగా రూ.3 వేల పైచిలుకు మేర పెరిగాయి. డాలర్ బలహీనపడటం, యూఎస్ బాండ్స్‌పై రాబడులు తగ్గడంతో బంగారానికి మళ్లీ డిమాండ్ పుంజుకుంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేటి (సెప్టెంబర్ 3) ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,350కు పెరిగింది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.3,333 మేర ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.3,020 మేర పెరిగి రూ.1,42,400కు చేరుకుంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,16,510కు ఎగబాకింది. నగరంలో కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే రూ.5 వేల మేర పెరిగి రూ.2.5 లక్షలకు చేరుకుంది.

# జియో కొత్త ఆఫర్..

## పాత కంప్యూటర్ ఇకపై కొత్త దానిలా..




పాత ల్యాప్‌టాప్ లేదా డెస్క్‌టాప్ తోనే క్లౌడ్ పీసీని ఉపయోగించుకునే సదుపాయాన్ని రిలయన్స్ జియో తీసుకొచ్చింది. 'జియోపీసీ (జీఅశీూజ)' పేరుతో సబ్‌స్క్రిప్షన్ సేవను ప్రారంభించింది. దీని ద్వారా కొత్త హార్డ్‌వేర్ కొనకుండానే పాత ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, టీవీని కూడా క్లౌడ్ ఆధారిత కంప్యూటర్‌గా ఉపయోగించుకోవచ్చు. ఈ సేవ ప్రస్తుతం దేశవ్యాప్తంగా వినియోగదారులకు అందుబాటులో ఉంది.

సాధారణ కంప్యూటర్‌లోనే ప్రాసెసింగ్, స్టోరేజ్ వంటి పనులు జరుగుతాయి. అయితే జియోపీసీలో ఎక్కువ కంప్యూటింగ్ పనులు జియో క్లౌడ్‌లో జరుగుతాయి. మన దగ్గర ఉన్న ల్యాప్‌టాప్ లేదా డెస్క్‌టాప్ కేవలం క్లౌడ్ పీసీని ఉపయోగించుకునే పరికరంగా పనిచేస్తుంది. దీంతో పాత కంప్యూటర్‌లో ర్యామ్, స్టోరేజ్ వంటి హార్డ్‌వేర్‌ను మార్చాల్సిన అవసరం ఉండదు. గతంలో జియోపీసీ సేవ కేవలం జియోహోమ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఏ టెలికాం లేదా బ్రాడ్‌బ్యాండ్ సంస్థకు చెందిన ఇంటర్నెట్‌ను ఉపయోగిస్తున్న వారైనా జియోపీసీని వినియోగించుకోవచ్చు.జియోపీసీ ప్రస్తుతం రెండు ప్లాన్‌లను అందిస్తోంది. జియో ప్రకారం జియోపీసీని ఐదు నిమిషాల కంటే తక్కువ సమయంలోనే సెటప్ చేసుకోవచ్చు. ఇందుకోసం కంప్యూటర్‌లో కొత్త హార్డ్‌వేర్ అమర్చాల్సిన అవసరం లేదు. అలాగే ప్రస్తుతం ఉన్న డేటాను మరో పరికరానికి మార్చాల్సిన పని కూడా ఉండదు.

### టీవీని కూడా పీసీగా ఉపయోగించొచ్చు

జియోపీసీని ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లకే పరిమితం చేయలేదు. సపోర్ట్ చేసే వెబ్ బ్రౌజర్ ద్వారా ఈ సేవను ఉపయోగించుకోవచ్చు. కీబోర్డ్, మౌస్‌తో పాటు జియో సెట్‌టాప్ బాక్స్ సాయంతో టీవీలోనూ జియోపీసీని ఉపయోగించుకునే అవకాశం ఉంది. అంటే టీవీని కూడా ఒక సాధారణ కంప్యూటర్‌లా ఉపయోగించుకోవచ్చు.

# గుండె జబ్బుల ముప్పును తెలుసుకునేందుకు ఉపయోగపడే అద్భుతమైన టెస్ట్ ఇది.. ఏం చెబుతుందంటే..?

గుండె ఆరోగ్యం గురించి తెలుసుకోవాలంటే సాధారణంగా కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవడం తెలిసిందే. ముఖ్యంగా ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్), హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్), ట్రైగ్లిజరైడ్స్, మొత్తం కొలెస్ట్రాల్ స్థాయిలను పరిశీలిస్తారు. అయితే కొలెస్ట్రాల్ స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ కొందరిలో గుండె జబ్బుల ముప్పు ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో రక్తంలోని కొలెస్ట్రాల్‌ను మోసుకెళ్లే హానికరమైన కణాల సంఖ్యను అంచనా వేసే అపోబీ (ూజూశీదీ) పరీక్ష మరింత సమాచారం అందిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. అపోబీ అంటే అపోలిపోప్రొటీన్ బీ. రక్తంలో ఉండే ధమనులను అడ్డుకునే అవకాశం ఉన్న కొలెస్ట్రాల్ మోసే కణాలను ఈ పరీక్ష అంచనా వేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌తో పాటు ఇతర ధమనుల్లో ఫలకం (ప్లాక్) ఏర్పడటానికి కారణమయ్యే లిపోప్రొటీన్ కణాల్లో ఒక్కో కణానికి ఒక అపోబీ ప్రొటీన్ ఉంటుంది. అందువల్ల రక్తంలో ఇలాంటి కణాలు ఎన్ని ఉన్నాయో తెలుసుకోవడానికి అపోబీ పరీక్ష ఉపయోగపడుతుంది.

### ఏంటా పరీక్ష..

సాధారణ లిపిడ్ ప్రొఫైల్‌లో మొత్తం కొలెస్ట్రాల్, ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్), హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్), ట్రైగ్లిజరైడ్స్ వంటి అంశాలను కొలుస్తారు. దీని ద్వారా రక్తంలో ఎంత కొలెస్ట్రాల్ ఉందో తెలుసుకునే వీలు ఉంటుంది. అయితే అపోబీ పరీక్ష మాత్రం ఆ కొలెస్ట్రాల్‌ను మోసుకెళ్తున్న కణాల సంఖ్యపై దృష్టి పెడుతుంది. అందువల్ల సాధారణ కొలెస్ట్రాల్ పరీక్ష కంటే గుండెకు సంబంధించిన ప్రమాదాన్ని మరో కోణంలో అంచనా వేయడానికి ఇది సహాయపడుతుంది. కొన్ని సందర్భాల్లో ఎల్‌డీఎల్ స్థాయి సాధారణంగా ఉన్నప్పటికీ అపోబీ స్థాయి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అంటే రక్తంలో కొలెస్ట్రాల్ పరిమాణం సాధారణంగా కనిపించినా, ధమనుల్లో ఫలకం ఏర్పడటానికి కారణమయ్యే కణాల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల ఇలాంటి పరిస్థితుల్లో అపోబీ పరీక్ష గుండె జబ్బుల ముప్పును గుర్తించడంలో ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్, ఊబకాయం, అధిక ట్రైగ్లిజరైడ్స్ వంటి సమస్యలు ఉన్నవారిలో అపోబీ పరీక్ష ద్వారా అదనపు సమాచారాన్ని పొందవచ్చు. అలాగే చిన్న వయసులోనే కుటుంబంలో గుండె జబ్బులు వచ్చిన చరిత్ర ఉన్నవారికి కూడా ఈ పరీక్ష ఉపయోగపడే అవకాశం ఉంది. కాబట్టి కొలెస్ట్రాల్ రిపోర్ట్ సాధారణంగా ఉందని మాత్రమే గుండె జబ్బుల ముప్పు పూర్తిగా లేదని భావించకూడదు.

### ఎంత స్థాయిలో ఉండాలి..

మధుమేహం ఉన్నవారు, ఊబకాయం ఉన్నవారు, మెటబాలిక్ సిండ్రోమ్ ఉన్నవారు, ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉన్నవారు, కుటుంబంలో ముందుగానే గుండె జబ్బులు వచ్చిన చరిత్ర ఉన్నవారు, ఇప్పటికే స్టాటిన్స్ వంటి కొలెస్ట్రాల్ తగ్గించే మందులు తీసుకుంటున్నవారు అపోబీ పరీక్ష గురించి వైద్యుడిని సంప్రదించవచ్చు. లిపోప్రొటీన్ (ఎ) స్థాయిలు పెరిగినవారికి కూడా ఈ పరీక్షను పరిగణనలోకి తీసుకోవచ్చు. అపోబీ స్థాయిని సాధారణంగా మిల్లీగ్రాములు ప్రతి డెసిలీటర్ (ఎమ్జీ/డీఎల్)లో కొలుస్తారు. చాలా మంది పెద్దలకు 90 ఎమ్జీ/డీఎల్



కంటే తక్కువ స్థాయిని కోరదగినదిగా పరిగణిస్తారు. గుండె జబ్బుల ముప్పు ఎక్కువగా ఉన్నవారిలో 80 ఎమ్జీ/డీఎల్ కంటే తక్కువ స్థాయిని లక్ష్యంగా పెట్టుకోవచ్చు. ఇప్పటికే గుండె జబ్బులకు చాలా ఎక్కువ ముప్పు ఉన్నవారిలో 65 ఎమ్జీ/డీఎల్ కంటే తక్కువ స్థాయిని లక్ష్యంగా చేసుకునే సందర్భాలు ఉన్నాయి. 90 నుంచి 119 ఎమ్జీ/డీఎల్ మధ్య స్థాయిలను పెరిగినవిగా, 120 ఎమ్జీ/డీఎల్ లేదా అంతకంటే ఎక్కువ స్థాయిని అధికంగా పరిగణించవచ్చు. అయితే వ్యక్తి వయసు, ఇతర ఆరోగ్య సమస్యలు, మొత్తం గుండె జబ్బుల ముప్పును బట్టి లక్ష్య స్థాయిలు మారుతాయి.

### జీవనశైలి మార్పులు అవసరం..

అపోబీ స్థాయిలను నియంత్రించేందుకు జీవనశైలిలో కొన్ని మార్పులు సహాయపడతాయి. మెడిటరేనియన్ తరహా ఆహారం తీసుకోవడం, పీచుపదార్థాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానాన్ని మానేయడం, మధుమేహాన్ని మెరుగ్గా

# పిల్లలకు స్మార్ట్ ఫోన్లను ఎక్కువగా అలవాటు చేస్తే కలిగే అనర్థాలు ఇవే.. ఏం చేయాలంటే..?

చిన్న వయసులోనే పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు, ఇతర డిజిటల్ పరికరాలను అలవాటు చేయడం వారి మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఓ తాజా అధ్యయనం సూచిస్తోంది. ముఖ్యంగా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, భాషా అభివృద్ధి వంటి అంశాలపై అధిక స్క్రీన్ వినియోగం ప్రతికూల ప్రభావం చూపిస్తుందని పరిశోధన పేర్కొంది. బాల్యంలో మెదడు వేగంగా అభివృద్ధి చెందే దశ కావడంతో ఆ సమయంలో పిల్లలు ఎలాంటి వాతావరణానికి, కార్యకలాపాలకు ఎక్కువగా గురవుతున్నారనేది కీలకంగా మారుతుంది. జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో 502 మంది పిల్లలను పరిశీలించారు. చిన్న వయసు నుంచి మధ్య బాల్య దశ వరకు వారి స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని ట్రాక్ చేశారు. చిన్న వయసులోనే స్మార్ట్‌ఫోన్లకు ఎక్కువగా పరిచయం కావడం తక్కువ జ్ఞాపకశక్తి, తగ్గిన కాగ్నిటివ్ పనితీరు, పాఠశాలల్లో తక్కువ విద్యా ప్రదర్శనతో సంబంధం కలిగి ఉంటాయని అధ్యయనం సూచించింది.

### ఏకాగ్రత, జ్ఞాపకశక్తిపై ప్రభావం..

పిల్లల మెదడు అభివృద్ధి చెందుతున్న సమయంలో నిజ జీవితంలో తల్లిదండ్రులు, స్నేహితులు, ఉపాధ్యాయులతో మాట్లాడటం, ఆడుకోవడం, కొత్త విషయాలను అన్వేషించడం వంటి అనుభవాలు ఎంతో ముఖ్యమైనవి. అయితే ఈ పరస్పర చర్యల స్థానంలో ఎక్కువ సమయం డిజిటల్ పరికరాలపై గడిస్తే, పిల్లల సాధారణ మానవ సంబంధాలు, అనుభవాలు తగ్గిపోతాయి. దీని ప్రభావం ఏకాగ్రత, జ్ఞాపకాలను ఏర్పరచుకునే సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, భాషా అభివృద్ధిపై కనిపించే అవకాశం ఉంది. బాల్యంలో జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థ్యాలు సరిగ్గా అభివృద్ధి చెందడం పిల్లల మేధో వికాసానికి కీలకం. చదవడం, సమస్యలను పరిష్కరించడం, తరగతిలో పాఠంపై దృష్టి పెట్టడం వంటి పనులకు మెదడు సమాచారాన్ని నిల్వ చేసుకుని అవసరమైనప్పుడు గుర్తుచేసుకునే



సామర్థ్యం అవసరం. జ్ఞాపకశక్తి దెబ్బతింటే నేర్చుకున్న విషయాలను గుర్తుంచుకోవడంలో ఇబ్బందులు ఎదురై, చదువుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంటుంది. చిన్న వయసులో అధికంగా స్మార్ట్‌ఫోన్ వినియోగించడం పిల్లల విద్యా ప్రదర్శనపై ప్రభావం చూపడానికి అనేక కారణాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. సోషల్ మీడియాపై ఆధారపడటం, ఒకేసారి అనేక పనులు చేయడానికి ప్రయత్నించడం వంటి అంశాలు పిల్లల చదువును ప్రభావితం చేస్తాయి.

# ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం లేదా చికిత్స కోసం ఏఐని వాడుతున్నారా.. అయితే జాగ్రత్త..

ఆరోగ్యానికి సంబంధించిన సందేహాలకు సమాధానాల కోసం చాలామంది ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చాట్‌బాట్లను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల విషయంలో చికిత్స, దుష్ప్రభావాలు, రేడియేషన్ అవసరమా లేదా వంటి ప్రశ్నలకు ఏఐ ఇచ్చే సమాధానాలను కొందరు వైద్యుల సూచనలతో సమానంగా భావిస్తున్నారు. అయితే ఏఐ అందించే సమాచారం ప్రతి రోగి పరిస్థితికి సరిపోదని, వైద్య నిర్ణయాల్లో దానిపై పూర్తిగా ఆధారపడటం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల క్యాన్సర్ చికిత్సకు సంబంధించి ఏఐ రూపొందించిన సమాధానాలను తీసుకుని రోగులు వైద్యులను సంప్రదించే పరిస్థితులు పెరుగుతున్నాయి. ఒక రోగికి టార్గెటెడ్ థెరపీ ద్వారా ట్యూమర్‌ను నియంత్రించవచ్చని, రేడియేషన్ అవసరం లేదని, రేడియేషన్ వల్ల గుండెకు నష్టం లేదా భవిష్యత్తులో రెండోసారి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఏఐ సమాధానం ఇచ్చిన సందర్భాన్ని దీనికి ఉదాహరణగా చెప్పారు. అయితే ఈ వాదనల్లో ప్రతిదీ వేర్వేరు కారణాల వల్ల తప్పుదోవ పట్టించేవిగా ఉంటున్నాయి.

### రోగి పరిస్థితిని బట్టి వేర్వేరుగా..

క్యాన్సర్ చికిత్సలో టార్గెటెడ్ థెరపీ అనే పదాన్ని చాలామంది తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. టార్గెటెడ్ థెరపీ అంటే క్యాన్సర్ కణాల్లో ఉండే నిర్దిష్ట



రిసెప్టర్‌ను లక్ష్యంగా చేసుకుని పనిచేసే మందులను ఉపయోగించడం. ఉదాహరణకు హెచ్‌ఈఆర్2 పాజిటివ్ క్యాన్సర్‌లో ట్రాస్టుజుమాబ్ వంటి మందులు క్యాన్సర్ కణాలపై ఉండే నిర్దిష్ట లక్ష్యాలను గుర్తించి పనిచేస్తాయి. అయితే ఈ చికిత్స శరీరంలోని ప్రతి క్యాన్సర్ ప్రభావిత ప్రాంతాన్ని, ట్యూమర్ ఉన్న ప్రదేశాన్ని లేదా చుట్టుపక్కల ప్రాంతాలను పూర్తిగా నియంత్రిస్తుందని అర్థం కాదు. రేడియేషన్ థెరపీ విషయంలోనూ ఇలాంటి అపోహలు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో రేడియేషన్‌ను తొలగించే విషయంపై వైద్య రంగంలో చర్చలు జరుగుతాయి. ఉదాహరణకు వయసు ఎక్కువగా ఉన్న మహిళకు చిన్న పరిమాణంలో, లింఫ్ నోడ్స్‌కు వ్యాపించని, హార్మోన్ పాజిటివ్ క్యాన్సర్ ఉన్నప్పుడు రేడియేషన్ అవసరమా అనే నిర్ణయం రోగి పరిస్థితిని బట్టి మారుతుంది. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో వయసు, క్యాన్సర్ లక్షణాలు, లింఫ్ నోడ్స్ పరిస్థితి, ఇతర ఆరోగ్య సమస్యలు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. చాట్‌బాట్‌కు ఈ క్లినికల్ సందర్భాలను పూర్తిగా అర్థం చేసుకునే సామర్థ్యం ఉండదని నిపుణులు చెబుతున్నారు.

ఏఐ వాడకంలో పరిమితులు.వైద్య రంగంలోని కొన్ని అధ్యయనాలు కూడా ఏఐ సమాధానాల్లో ఇలాంటి పరిమితులు ఉంటాయని సూచించాయి. నిపుణుల మధ్య కూడా భిన్నాభిప్రాయాలు ఉన్న క్లిష్టమైన క్యాన్సర్ కేసులపై ఒక ఏఐ మోడల్‌ను పరీక్షించినప్పుడు, అది స్పష్టమైన సమాధానం ఇవ్వలేని పరిస్థితుల్లో కూడా నమ్మకంగా కనిపించే చికిత్సా ప్రణాళికలను అందించినట్లు ఒక అధ్యయనం పేర్కొంది. మరో అధ్యయనంలో రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన 60 ప్రశ్నలను పరిశీలించగా, చికిత్సకు సంబంధించిన ప్రశ్నల్లో మూడు ఏఐ మోడళ్ల సగటు కచ్చితత్వం 44 శాతంగా నమోదైంది. రేడియేషన్ థెరపీ దుష్ప్రభావాల గురించి ఏఐని అడిగితే గుండెకు నష్టం, రెండోసారి క్యాన్సర్ వచ్చే ప్రమాదం, లింఫ్ ఎడిమా, ఊపిరితిత్తుల నష్టం, నరాలకు సంబంధించిన సమస్యలు వంటి అనేక ప్రమాదాలను అది పేర్కొనే అవకాశం ఉంది.




# టాక్సిక్ ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్..

రాకింగ్ స్టార్ యష్ నటించిన టాక్సిక్ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద జర్నీని కొనసాగిస్తున్నది. ఈ చిత్రం కన్నడ, హిందీ భాషల్లో భారీ వసూళ్లను సాధిస్తున్నది. అయితే గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను తొలుత కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ చేశారు. అయితే ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేయకుండా నిర్ణయం తీసుకొన్నారు. అయితే దాదాపు రెండో వారంలో ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. భారతీయ సినిమా రంగంలో అగ్రతారలు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషి, రుక్మిణి వసంత్ నటించిన ఈ సినిమాను దక్షిణాదిలో అగ్ర సినీ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కే నిర్మించారు. ఈ సినిమాను ఆగస్టు 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేశారు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్‌ను వాయిదా వేశారు. టాక్సిక్ విషయానికి వస్తే.. ఈ సినిమాను ఒరిజినల్‌గా కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో షూట్ చేశారు. దానిని తమిళం, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లోకి డబ్ చేసి విడుదల చేశారు. అయితే ఇంగ్లీష్ భాషలో రూపొందించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడంతో రిలీజ్ వాయిదా పడిందని చిత్ర యూనిట్ వెల్లడించింది. వెర్షన్‌ను సెప్టెంబర్ 4వ తేదీన రిలీజ్ చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు

# 200 కోట్ల మార్క్ దాటిన 'ఆవారాపన్-2'

ఇమ్రాన్ హష్మి, దిశా పటానీ జంటగా దర్శకుడు నితిన్ కక్కర్ తెరకెక్కించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ఆవారాపన్ -2' బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణతో ఏకంగా రూ. 200 కోట్లకు పైగా వసూళ్లు సాధించి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న దిశా పటానీ తన ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రేక్షకులందరూ ఎప్పటికీ గుర్తుంచుకునే ఒక అద్భుతమైన కథను చెప్పే ఈ ప్రయాణంలో, ఇంత మంచి మనసున్న వ్యక్తులతో కలిసి పనిచేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక బృందంలో భాగం కావడం ఒక గౌరవంగా భావిస్తున్నానని, 'ఆవారాపన్-2' చిత్రంపై ప్రేక్షకులు కురిపిస్తున్న అపారమైన ప్రేమకు ఎల్లప్పుడూ కృతజ్ఞురాలినై ఉంటానని తెలిపారు. ఈ స్థాయిలో ప్రేక్షకుల ఆదరణ లభించడం తన అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. 2007లో మోహిత్ సూరి




# సంకల్ప సాధకుడు పవన్

**తమ్ముడికి అన్న చిరు బర్త్‌డే విషెస్**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆయనకు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్‌ను 'సంకల్ప సాధకుడు' అంటూ సంబోధిస్తూ చిరంజీవి రాసిన భావోద్వేగ లేఖ నెట్టింట ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ్ముడు పవన్‌లో చిన్నప్పటి నుంచే నిబద్ధత, ప్రజలకు మంచి చేయాలనే తపన తాను చూస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. కుటుంబంపై ఎంత ప్రేమ చూపిస్తారో, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా పవన్ అంతే వాత్సల్యం చూపుతారని కొనియాడారు. ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి,

పర్యావరణ పరిరక్షణ కోసం పవన్ అంకితభావంతో పనిచేస్తున్న తీరు తనలో ఎంతో గర్వాన్ని కలిగిస్తోందని చిరు తెలిపారు. పిఠాపురం ప్రజలకు ఒక ప్రజాప్రతినిధిలా కాకుండా కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, ప్రజలందరూ మెచ్చే నాయకుడిగా తన లక్ష్యాలను సాధించాలని శ్రీ ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ 'ఇట్లు మీ అన్నయ్య చిరంజీవి' అంటూ ఆప్యాయంగా బర్త్‌డే విషెస్ అందజేశారు.

# సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా కనిపిస్తోంది

**రోమాంచకంపై మహేశ్ బాబు వ్యాఖ్యలు**

యువ హీరో సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన లెటేస్ట్ మూవీ 'రోమాంచకం'. వేణు గోపాల్ రెడ్డి రచన, దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరించారు. ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే యూత్‌లో ఆసక్తి ఏర్పడింది. ఇప్పటికే ప్రీమియర్స్ తర్వాత సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వస్తుండగా.. సూపర్ స్టార్ మహేశ్ బాబు చేసిన ఓ పోస్టు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'రోమాంచకం'చూసిన అనంతరం మహేశ్ బాబు తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా, ప్రామిసింగ్‌గా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా సహా మూవీ టీం మొత్తానికి మహేశ్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌లో టీమ్ పెట్టిన ప్రేమ, ప్యాషన్, హార్డ్ వర్క్ స్పష్టంగా కనిపిస్తున్నాయని మహేశ్ ప్రశంసించారు. ఇంత కష్టపడి రూపొందించిన సినిమాకు తగిన ఫలితం తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఒక యంగ్ టీమ్ చేసిన ప్రయత్నాన్ని సూపర్ స్టార్ ఈ స్థాయిలో ప్రశంసించడం సినిమాకు మంచి బూస్ట్‌గా మారింది. మహేశ్ బాబు చేసిన ఈ పోస్టుకు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా స్పందించారు. తమ సినిమాను ప్రశంసిస్తూ, చిత్రబృందాన్ని ప్రోత్సహించి ందుకు మహేశ్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. దీంతో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సోషల్ మీడియా సంభాషణ కూడా అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. సుమంత్ ప్రభాస్, అనంతిక జంటగా నటించిన ఈ సినిమా రొమాంటిక్, కామెడీ అంశాలతో తెరకెక్కింది. సుమంత్ ప్రభాస్‌కు 'మేమ్ ఫేమస్' తర్వాత ఇది మరో కీలక చిత్రం కాగా.. అనంతిక ఇప్పటికే తన నటనతో ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకుంది. వేణు గోపాల్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు వాసుకి వైభవ్ సంగీతం అందించారు. ఇక సినిమాలో ఉపేంద్ర లిమయే, వెంకటేశ్ కాకుమాను, నరేంద్ర రవి, మణి ఏగుర్ల, సాయి సోహన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాపై మొదటి నుంచీ ఆసక్తిని పెంచాయి. ఈ సినిమాపై మహేష్




బాబు'ఎంటర్టైనింగ్ అండ్ ప్రామిసింగ్' అనే పాజిటివ్ కామెంట్ మూవీ మేకర్స్ కి మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసించిన 'రోమాంచకం' థియేటర్లలో ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో, సుమంత్ ప్రభాస్-అనంతిక జోడీ ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# బోల్డ్ లుక్‌లో నన్య పాండే అందాలు ఆరబోత



బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే బోల్డ్ లుక్‌లో అందాలు ఆరబోశారు. గ్లామరస్ చూపులతో యూత్ మనసు దోచేలా ఉన్న క్యూట్ ఫోటో షూట్ ట్రెండ్ అవుతోంది.